ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126
Regd. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

సుగుణ మోటార్సుఅండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్. 74808
SUGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138 రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు-3

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

శ్రీ వెంకటేశ్వర జువెల్లర్సు
ప్రో: పిల్లి వెంకటేశులు అండ్ సన్సు
ఫైన్ అన్నిరకముల ముత్యములు
ఫోను: 77487.
జనరల్ బజార్ సికింద్రాబాదు.
గుడ్ బిల్డింగ్స్ పై అంతస్తున్న సిద్ధంబర్ బజార్ హైదరాబాదు.

113006

సంపుటి : 14 సంచిక 61 * సికిందరాబాద్ 6—12—1973 గురువారం * 4 పేజీలు : 14 పైసలు

యంత్రసామగ్రికొనడానికి 80కోట్లరుణసహాయానికి చెకొస్లవేకియాసమ్మతి

ఆర్థిక, రాజకీయ సంబంధాలపై ఉభయదేశాలమధ్య ఒప్పందాలు

ఆసియా దేశాల మధ్య విస్తృత ప్రాతిపదికపై సహకారానికి సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 [పి.టి.ఐ] ఆర్థిక, రాజకీయ సంబంధాలకు కొత్త ప్రయోజనాలను సమకూరుస్తూ భారత, చెకొస్లవేకియా దేశాలు నేడు మూడు కొత్త ఒప్పందాలపై సంతకాలుచేసాయి.

అంతర్జాతీయ సమస్యలపై ఉభయ దేశాల మధ్య గల ఏకాభిప్రాయాలను వ్యక్తంచేస్తూ సంయుక్త ప్రకటనపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, చెకొస్లవేకియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుస్తావ్‌హుసాక్ సంతకాలు చేసారు. ఆర్థిక సహకార ఒప్పందంపై శ్రీ చవాన్, చెక్ ఉప ప్రధాని ఖ్రాడినిక్ సంతకాలుచేసారు. వాణిజ్యఒప్పందంపై శ్రీ డి.పి. చటోపాధ్యాయ చెక్ విదేశాంగమంత్రి బర్కాక్ సంతకాలు చేసారు.

రాష్ట్రపతి భవన్‌లోని అశోక్‌హాలులో జరిగిన యీ సంతకాల ఉత్సవానికి చెకొస్లవేకియా ప్రతినిధివర్గం సభ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరైనారు.

ఒకదేశపు ఆర్థిక వ్యవస్థ మరో దేశానికి సహాయకారిగా ఉండగల విధంగా ఈఆర్థిక ఒప్పందం రూపొందించబడినదని డాక్టర్ హుసాక్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఆసియా భద్రత

ఆసియా ఖండంలో భద్రత శాంతి పరిరక్షణకై ఆసియాదేశాలమధ్య విస్తృత ప్రాతిపదికపై సహకారాన్ని పెంపొందించుకోవాలని సంయుక్త ప్రకటనలో భారత, చెకొస్లవేకియా దేశాలు కోరాయి.

వివిధ ఆసియా దేశాల సార్వభౌమాధికారాన్ని సరిహద్దుల సుస్థిరతను, దేశాల మధ్య జలప్రయోగాన్ని త్యజించడాన్ని, ఇతరదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవడంవంటి సూత్రాలను గౌరవిస్తూ వాటికి అనుగుణంగానే యీ సహకారాన్ని పెంపొందించుకోవచ్చునని ఉభయ దేశాల నాయకులు యీ ప్రకటనలో పేర్కొన్నారు.

80కోట్లు రుణం

యంత్రసామగ్రిని, విడిభాగాలను కొనుగోలు చేయడానికై 80 కోట్ల రూపాయల రుణం ఇవ్వడానికి చెకొస్లవేకియా అంగీకరించినది. ఈ రుణంపై సాలుకు రెండున్నరశాతం వడ్డీచెల్లించాలి. చెకొసవేకియా కేంద్ర బ్యాంకులోఇండియారూపీరట రూపాయి కాతాతెరుస్తారు. ఈ కాతా నిర్వహణకు బార్టీలేదు. చెకొస్లవేకియాకు సరుకుల ఎగుమతి ద్వారా యీ మొత్తాన్ని తిరిగి చెల్లించాలి.

విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ యీ ఒప్పందాల ప్రతులను నేటి సాయంత్రం లోకసభ బల్లపై ఉంచారు.

1974 సంవత్సర కాలంలో సుమారు 150 కోట్ల రూపాయల మేరకు ఉభయ దేశాల మధ్య వాణిజ్యం జరుగగలదని భావిస్తున్నట్లు ఒప్పందంలో పేర్కొన్నారు.

శాస్త్రీయ సాంకేతిక రంగాలలో సహకారానికి సంబంధించి విడిగా మరో ఒప్పందం కుదుర్చుకుంటారు.

ఇతర దేశాలలో పరిశ్రమల స్థాపన విషయంలో ఉభయ దేశాలు కలిసి పాల్గొనాలని నిర్ణయించారు.

(మిగతా 8వ పేజీలో)

హుసాక్‌కు నగరంలో స్వాగతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబర్ 5

చెకొస్లవేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుస్తావ్ హుసాక్ రెండు రోజుల పర్యటన కార్యక్రమంలో నేడు ఢిల్లీనుండి ఆగ్రా మీదుగా ఇక్కడికి వచ్చారు.

భారత-చెకొస్లవేకియాల పతాకాలుగల ప్రత్యేక జైమానికదళ విమానం "రాజహంస"లో నేటి సాయంత్రం డాక్టర్ హుసాక్ ఇక్కడికి వచ్చారు.

గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, గవర్నర్ సలహాదార్లు శ్రీ వి. కె. రావు, శ్రీ హెచ్.సి. సరీన్ డాక్టర్ హుసాక్‌కు బేగంపేట విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పారు.

విధానసభ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి, విధానపరిషత్ అధ్యక్షుడు శ్రీ టి. రామస్వామి, మాజీ మంత్రులు శ్రీయుతులు కె. ప్రభాకరరెడ్డి, జి. రాజారామ్, టి. అంజయ్య, ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు శ్రీ రావినారాయణరెడ్డి, విధానసభ కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ శ్రీకృష్ణ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు కార్మిక సంఘాల నాయకులు శాసన సభ్యులు అధికారులు కూడా విమానాశ్రయం వద్దకు హాజరైనారు.

డాక్టర్ హుసాక్‌కు చెకోసవేకియా

రష్యా, చెకొస్లవేకియా ఒప్పందాల్లో దాపరికంలేదు

ప్రతిపక్ష సభ్యులకు స్వరణ్ సింగ్ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

భారత-రష్యా, భారత-చెకొస్లవేకియాలమధ్య ఆర్థికసహకార ఒప్పందాలను విదేశవ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోకసభలో సమర్థిస్తూ ఈ ఒప్పందాలను గురించిన ఏఅంశాలను ప్రభుత్వం దాపరికం చేయలేదని ప్రతిపక్షాలకు హామీఇచ్చారు.

లోకసభ బల్లపై ఉంచిన భారత-రష్యా ఒప్పందంలో బహిరంగం చేయదగని రహస్యాలేమైనఉన్నాయా అని జనసంఘ, సోషలిస్టుసభ్యులు తమ సందేహాన్ని వ్యక్తం చేసిన సందర్భంగా శ్రీ స్వరణ్‌సింగ్ ఈ హామీ ఇచ్చారు.

రష్యా, చెకొస్లవేకియాల అధినేతలతో జరిపిన చర్చల వివరాలను బహిరంగం చేయలేదని కొందరు సభ్యులు అనడంపై శ్రీ స్వరణ్‌సింగ్ పై విషయం చెప్పారు.

మనదేశానికివిద్యుచ్ఛక్తి 'ఎగుమతి'కై శ్రీలంక యోచన

కొలంబో, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

శ్రీలంక అవసరాలకుపోగామిగిలిపోయే విద్యుచ్ఛక్తిని భారతదేశానికి 'ఎగుమతి' చేయాలన్న ప్రతిపాదనగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రహదారులు, జల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ మైత్రిపాల సేనానాయకే ఇటీవల జాతీయ అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీలంకలోనినాలుగు విద్యుచ్ఛక్తిఉత్పాదక కేంద్రాలు అభివృద్ధికి అవసరమైన సొమ్మును భారతదేశంనుండి అప్పుగా తీసుకొని, ఆ మొత్తాన్ని విద్యుచ్ఛక్తి ఎగుమతిద్వారా తీర్చివేసే ఒకపథకాన్ని తాను ప్రభుత్వానికి సమర్పించినట్లు ఆయన చెప్పారు.

భారత జల, విద్యుచ్ఛక్తిశాఖ మాజీ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సూచన మేరకు ఈ పథకాన్ని సిద్ధం చేసినట్లు శ్రీసేనానాయకే వివరించారు.

ఐదవ ప్రణాళికలో విద్యావిధానం మార్పు

న్యూఢిల్లీ, నవంబర్ 5 (పి.టి.ఐ)

విద్యావ్యవస్థకు సంబంధించి ఐదవ ప్రణాళికలో మౌలికమైన మార్పులు తీసుకురానున్నట్లు విద్యామంత్రి సురుల్‌హసన్ నేడు లోకసభలో చెప్పారు.

ఈయేడు సమృద్ధిగా జనుముపంట

వాషింగ్టన్, డిసెంబర్ 5 (ఎ.ఎఫ్.పి.)

ప్రపంచంలోని జనుము వ్యాపారంలో అగ్రస్థానంలోఉన్న బంగ్లాదేశ్ ఇండియా భాయిలాండ్‌లలో 1973-74 పంటకాలంలో గడచిన దేశాలకన్నా 660కోట్ల పౌండ్ల జనుము ఎగుమతిచేసే అవకాశం ఉన్నదని ఆయిరోపా వ్యాపారులు అంచనావేసింది.

రైలు ప్రమాదాలలో మృతుల కుటుంబాలకు పరిహారం హెచ్చింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ.)

రైలు ప్రమాదాలలో మరణించినవారి కుటుంబ సభ్యుల కిచ్చే నష్టపరిహారం 20 వేలనుండి యాభైవేల రూపాయలకు పెంచడానికి ఉద్దేశించిన బిల్లును పార్లమెంటు ఆమోదం లభించినది.

భారతీయ రైల్వేల చట్టాన్ని సవరించే ఈబిల్లును నిన్న రాజ్యసభ ఆమోదం లభించినది. లోకసభ అంతకు ముందే దీనికి ఆమోదం తెలిపినది.

నగరంలో భీమా సిబ్బంది ప్రదర్శనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబర్ 5

జీవిత భీమా సంస్థ, హైదరాబాదు విభాగం ఉద్యోగులు నేడు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు గంటన్నరసేపు సమ్మె చేసారు.

బోనస్‌లోసహా ఇతర కోర్కెలసాధనకై అఖిల భారత భీమాసంస్థ సిబ్బంది సమాఖ్య ఇచ్చిన పిలుపుమేరకు ఈ సమ్మె చేశారు.

ఆందోళనకారులు హైదరాబాద్ విభాగం కార్యాలయం చుట్టూ నినాదాలుచేస్తూ ఊరేగింపు జరిపారు. ఆ తర్వాత జరిగిన బహిరంగసభలో పెక్కుమంది సిబ్బంది నాయకులు ప్రసంగించారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల విధానంపై త్వరలో కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ.)

ముమ్ముందు పెట్రోలియం ఉత్పత్తుల ధరల నిర్ణయవిధానం ఏవిధంగా ఉండాలో నిర్ణయించేందుకై నిపుణులకమిటీని ఏర్పాటు చేయ హామీఇచ్చినట్లు పెట్రోలియం కెమికల్స్ మంత్రి లోకసభలో నిన్న పేర్కొన్నారు.

ఈకమిటి పరిశీలించవలసిన అంశాలు దానిలో పనిచేసే సభ్యులను ప్రభుత్వం త్వరలో నిర్ణయించగలదు. పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదలవల్ల వాని వినియోగంపై పడిన ప్రభావాన్ని గురించి ఇప్పుడే మదింపుచేయడం తగదని మంత్రి అన్నారు.

అరబ్-ఇజ్రాయిల్ యుద్ధంపై నేడు ఎన్.వి. రావు ప్రసంగం

హైదరాబాద్, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

అబ్దుల్‌కలాం ఆజాద్ ప్రాచ్యపరిశోధనా సంస్థ, అంతర్జాతీయ వ్యవహారాల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6న సాయంత్రం 6 గంటలకు పబ్లిక్‌గార్డెన్స్‌లోని పరిశోధనసంస్థ భవనంలో "అరబ్-ఇజ్రాయిల్ యుద్ధం"పై స్కాండినేవియా మాజీ రాయబారి శ్రీ ఎన్. వి. రావు ప్రసంగిస్తారు.

నూతన మంత్రిమండలిలో అన్నివర్గాలకు స్థానం

కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.డి. శర్మ ప్రకటన: నాయకత్వంసమస్యపై నేడే నిర్ణయంజరిగేసూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 5 (పి.టి.ఐ)

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వం సమస్యపై రేపు ఇక్కడ నిర్ణయం జరిగే సూచనలు కానవస్తున్నాయి.

కొత్త నాయకుని నిర్ణయించడానికి ప్రధానికి అధికారమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ గతవారం తీర్మానించిన విషయం సర్వజన విదితమే.

రాష్ట్రంలో నూతన మంత్రి మండలి నేర్పాటుచేయడానికి చాలామంది అభ్యర్థుల పేర్లు వినవస్తున్నాయికాని శ్రీ జలగం వెంగళరావు పేరునే ప్రధాని జాయపరచవచ్చునని ఇక్కడ అనుకొంటున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మ ఇవాళరాత్రి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నూతన మంత్రి మండలిలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీలోని అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం ఉండగలదని అన్నారు.

టీచర్లకు సెలక్షన్ గ్రేడుల అమలు తేదీ మార్చడంపై విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 5

ప్రభుత్వేతర పాఠశాలలలోని టీచర్లకు సెలక్షన్ గ్రేడులను 1969 ఏప్రిల్ నెలనుండి వర్తింపచేయాలన్న పూర్వపు ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా వీటిని 1974 ఏప్రిలు 1వ తేదీ నుండి వర్తింపజేయాలని ప్రస్తుత రాష్ట్రపతిపాలనలోని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేయడాన్ని విధానపరిషత్తు సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి, శ్రీ పి. రామబ్రహ్మం ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

వీరిరువురు కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కలసి టీచర్ల సమస్యల పట్ల రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి తమతీవ్రనిరసనను తెలియచేసారు.

సుప్రీంకోర్టు తీర్పును తెలుపడంలో జాప్యం

దర్యాప్తు చేయడానికి మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ.)

ప్రతి నూలు పంపిణీపై గతవారం సుప్రీంకోర్టుఇచ్చిన తీర్పును ఆ పరిశ్రమకు ఆలస్యంగా తెలియచేయడంలో కొందరు అధికారుల హస్తం ఉన్నదీ లేనిది తాము దర్యాప్తు చేయగలమని వాణిజ్య మంత్రి డాక్టర్ డి.పి. చటోపాధ్యాయ నిన్న రాజ్యసభలో తెలిపారు.

జౌళిమిల్లులకు ఈ తీర్పును ఆలస్యంగా తెలియచేయడం వల్ల మిల్లు యజమానులు సరుకును ఇతరత్రా చేరవేసే అధికలాభాలు ఆర్జించారని ఎ. జి. కులకర్ణి (కాం) తెలిపారు. ఈఖాతాన్నికి బాధ్యులైన అధికారులను శిక్షించాలని ఆయన కోరారు.

'హింద్ సైకిల్స్' కంపెనీ స్వాధీనానికి ప్రభుత్వ చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

బొంబాయి,గాజియాబాద్‌లలోని 'హింద్ సైకిల్స్' ఫ్యాక్టరీలను ఒకటి, రెండు వారాలలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రకటించారు.

కర్ణాటక మంత్రిమండలి నుండి 10మందిరాజీనామా

ముందుచర్యపై ప్రధాని, ఇతరకేంద్రనాయకులతో చర్చించగలమని ముఖ్యమంత్రి అరుసు ప్రకటన

బెంగుళూరు, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

కర్ణాటక మంత్రిమండలిలో ఇద్దరు తప్ప తక్కిన వారందరూ ఇవాళరాత్రి తమ రాజీనామా పత్రాలను ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అరుసుకు అందజేశారు.

మంత్రిమండలి సమావేశం అనంతరం శ్రీ అరుసు పత్రికావిలేకరులకు ఈ అనూహ్య పరిణామంగురించి తెలియజేశారు "ప్రస్తుతపరిస్థితి నెదుర్కోవడానికి తమ నాయకుడు యుక్తమనితోచిన చర్యతీసుకోవడానికి వీలుకల్పించడంకోసం" తన అనుయాయులు రాజీనామాలిచ్చారని శ్రీ అరుసు అన్నారు.

ఢిల్లీ వెళ్ళడానికిముందు గవర్నరు శ్రీ మోహన్‌లాల్‌సుఖాడియాను కలుసుకోగలనని ఆయన చెప్పారు.

రాజీనామాలివ్వని వారిలో ఒకరు మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ బసవలింగప్ప ఢిల్లీలో ఉన్నారు. మరొకరువిద్యామంత్రి శ్రీబదరీనారాయణ మంత్రిమండలి సమావేశానికి హాజరు కాలేదు.

రాజీనామాలు బలవంతంగా ఇచ్చారని కర్తవ్యం గురించి ప్రధానితోనూ, ఇతర కేంద్ర నాయకులతోనూ చర్చించగలనని శ్రీఅరుసు అన్నారు.

రాజీనామా పత్రాలు ముఖ్యమంత్రికి అందజేసిన వారిపేర్లు: శ్రీయుతులు అజీజ్ సేఠ్, హెచ్.ఎం.చెన్నబసప్ప.

మంత్రివర్గంలో విభేదాలుఏర్పడినాయని తన మంత్రివర్గ సహచరులకు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అరుసు తన అదుపులో ఉంచుకొనలేక పోతున్నారనీ ఆయనకు వ్యతిరేకంగా బయలుదేరిన తీవ్రమైన ప్రచారాన్ని అసత్యమని నిరూపించడానికి వీలు కలిగించేందుకే తాము రాజీనామా చేసినట్లు ఒక మంత్రి చెప్పారు.

కన్నడ సాహిత్యంపై మునిసిపల్ పరిపాలన మంత్రి చేసిన విమర్శలపట్ల నిరసనగా విద్యార్థులు ప్రారంభించిన ఆందోళనవల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితిని పరిష్కరించడంలో తమ నాయకుడికి తోడ్పడ దానికే తాము రాజీనామాచేసినట్లు మంత్రి వర్గ సభ్యులు కొందరు చెప్పారు.

విద్యార్థుల్లో మంత్రి శ్రీ బసవలింగప్ప అనుయాయులు, వ్యతిరేకులమధ్య పారంభమైన కొట్లాటలు మతకలహాలకు దారితీయగల ప్రమాదంఉందని వారన్నారు.

టాక్సీడ్రైవర్ హత్య కేసులో ఒకని అరెస్టు

నిడుదవోలు, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

గత సెప్టెంబర్ మాసంలో జరిగిన టాక్సీడ్రైవర్ హత్యకేసుతో సంబంధంకల కె. సుబ్బారావు అనే ఎల్తైదుగ్రామ నివాసిని స్థానిక పోలీసులు అరెస్టుచేసారు.

నలుగురైదుగురు సభ్యులుగల కారు దొంగల ముఠా ఒకటి గత సెప్టెంబర్ 22నాటిరాత్రి ఒక టాక్సీవారు మాట్లాడుకొని బయలుదేరారు. మార్గమధ్యంలో టాక్సీఆపి డ్రైవర్ మెడకు తాడుతో ఉరి వేసి హత్యచేసారు. ఆ తర్వాత మృత దేహాన్ని రొంపేరు కాలువప్రక్కన పారవైచివెళ్లిపోయారు. టాక్సీని మాత్రం మద్రాస్‌దాకా తీసికెళ్లి సెంట్రల్‌స్టేషన్ వద్ద వదిలేసిపోయారు.

ముఠాలోని మిగతాసభ్యుల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

అస్సాం మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

గౌహతి, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

అస్సాం మంత్రివర్గంపై ప్రతిపక్షాలు నేడు విధానసభలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం అనుకూలంగా 18, ప్రతికూలంగా 83 వోట్లు రావడంతో విగిపోయింది.

పట్టణ ఆస్తుల పరిమితి బిల్లుత్వరలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

పట్టణ ఆస్తులపై పరిమితి బిల్లు అత్యున్నత స్థాయిలో పరిశీలనలో ఉన్నదనీ, త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టగలమనీ గృహనిర్మాణశాఖ సహాయ మంత్రి ఓమ్‌మెహతా నేడు రాజ్యసభలో చెప్పారు.

వ్యవసాయ ఇంజనీరింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదన

హైదరాబాద్, డిసెంబర్ 5

వ్యవసాయ ఇంజనీరింగ్ శాఖలో పని చేసే ఉద్యోగుల అపరిష్కృత సమస్యలపై గవర్నర్ సలహాదారు వి. కె. రావుతో ఈ శాఖ ఉద్యోగుల సంఘ ప్రతినిధి వర్గం ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు జి. సంజీవరెడ్డి నాయకత్వంలో కలిసినది. కార్పొరేషన్‌లలోకి ఈ ఉద్యోగులను తీసుకొనే విషయమై విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగుల పట్ల అనుసరించిన విధానాన్నే అనుసరించడానికి గవర్నర్ సలహాదారు అంగీకరించారని తెలుస్తున్నది.

ఫీజు పెంచినందుకు నిరసనగా రాజమండ్రి విద్యార్థినుల ఆందోళన

రాజమండ్రి, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

స్థానిక కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలకు చెందిన ఇంటర్మీడియెట్, డిగ్రీ కోర్సుల రెండవ సంవత్సరం విద్యార్థినులు గతశనివారంనుండి తరగతుల బహిష్కరణోద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

టరమ్‌ఫీజు పెంచినందుకు నిరసనగా వారు ఈ చర్యకు తలపడ్డారు.

ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరం వారు ఫీజును 5-80 రూపాయలు, డిగ్రీ కోర్సుల ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఫీజును 10నుండి 15 రూపాయల వరకు పెంచారు.

ప్రయివేటు రేడియోను ఏర్పాటుచేస్తే కఠినచర్య

లోకసభలో మంత్రి గుజ్రాల్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

స్వంత బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొనడానికి ఏవ్యక్తిగాని పార్టీగాని ప్రయత్నించే పక్షంలో ప్రభుత్వం గట్టిచర్య తీసుకొనగలదని నేడు లోకసభలో సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖ మంత్రి ఐ.కె. గుజ్రాల్ తెలిపారు.

సమర్‌గుహ, ఎన్.సి. పరాశర్ వేసిన ప్రశ్నకు పెక్కుఅనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఢిల్లీ, బొంబాయి, లక్నో తదితర నగరాలలో 'జనవాణి' బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్‌లను రహస్యంగా ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వానికి వర్తమానం అందినదని గుజ్రాల్ సమాధానమిచ్చారు.

ఏరాజకీయ పక్షమైనా స్వంతబ్రాడ్‌కాస్టింగ్ యూనిట్‌ను ఏర్పరచుకొన ఆలోచిస్తున్నదంటే దానికిగల కారణాలు ఏమిటో ప్రభుత్వం ఆలోచించాలని వాజపేయి, ఎన్.ఎన్. మిశ్రా, సమర్‌గుహ అన్నారు. ఆలిండియారేడియో అధికార కాంగ్రెస్‌వాణిగా తయారయినదని వారన్నారు.

ప్రయివేటు రేడియోను నిషేధించడం భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని నిరోధించినట్లు అవుతుందా కాదా? అనే అంశాన్ని న్యాయమంత్రిత్వశాఖ పరిశీలించి అభిప్రాయాన్ని తెలుపాలని కొందరు సభ్యులు కోరారు.

ఆలిండియారేడియో అధికార పక్షవాణిగా తయారయినదనే ఆరోపణను గుజ్రాల్ ఖండించారు.

రైళ్లలో దొంగతనాలు పెరగడంపట్ల ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

రైళ్ళలో తరచుగా ప్రమాదాలు సంభవించడం, దొంగతనాలు, ఇతర దురాగతాలు జరగడం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, ప్రయాణికుల భద్రతకోరుతూ సభ్యులు నేడు లోకసభలో పెక్కుమంది సభ్యులు నిన్న ప్రభుత్వాన్ని అర్థించారు.

రైల్వే మంత్రి శ్రీ ఎల్.ఎన్ మిశ్రా ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని రైళ్లలోనూ సాయుధ రక్షక భటులను నియమించామని, అయితే రాష్ట్ర ప్రభుత్వాలతోసహా సంబంధించిన వారిసహకారం లభిస్తే తప్ప ప్రయాణికులకు పూర్తి భద్రత కల్పించజాలమని అన్నారు.

రైళ్లలో ప్రయాణం చేస్తున్నప్పుడు తనను దొంగలు దోచుకున్నారని ఇద్దరు సభ్యులు ఆరోపించారు.

రైళ్లలో నియమించిన రక్షకభటులు సహకారంతోనే పెక్కుచోట్ల దొంగతనాలు జరిగాయని మరో సభ్యుడు ఆరోపించాడు.

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING
మెస్టైర్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం * 110, పరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్
ప్రభుత్వంచే గుర్తింపబడిన,
ఈ దిగువ కొర్సులకు/ ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా/ స్వయముగా/ శిక్షణ పొందుటకు ప్రవేశముకలదు. అప్లికేషన్ ఫారముతోసహా ప్రాస్పెక్టస్ ఖరీదు రు.2, M.O. ద్వారా రు.2-50.
1 A. M. I. E. — స్టూడెంటుషిప్, సెక్షన్ 'A'. & 'B'
2 A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరునాటికల్):— పార్టు I, II, & III
4 A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)
ఈ పైకోర్సులన్ని B. E. డిగ్రీకి సమానము.
6. A.M.I.A.E. (ఆటోమొబైల్) :— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., L.M.E., L.E.E. & L.E.C.E.:— (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8. A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning (పూర్తిగా ప్రాక్టికల్స్‌తో)
ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి.యస్‌సి., ఇంజినీరింగ్ డిప్లొమా, మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు.
సౌకర్యములు:— లైబ్రరీ, లేబరటరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి, బాలికలకు, పడ్యూబు తరగతులకు స్కాలర్ షిప్పులు.
ఆఫీసు వేళలు :— 8 A M TO 1 P.M. & 5 P.M. TO 8 P.M.
Y. S. RAO. B.Sc. (Engg). F.I.E., A.F.I.S. సూపరింటెండెంట్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్ (దిగా ఖపట్నం)
B. N. REDDY, B.E., M.I.S. చీఫ్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్) సికింద్రాబాద్
అడ్మిషన్‌కు ఆఖరు తేదీ 7-12-1973

ADMISSIONS UPTO DEC. 7, '73
IF SEATS ARE AVAILABLE FOR
ELECTRONICS AND TELECOMMUNICATION ENGINEERING
RECOGNISED BY GOVT. OF INDIA & UNION STATES AS B. E. & B Tech. DEGREE
THE COLLEGE IS HAVING ITS OWN UP-TO-DATE LABORATORY FOR PRACTICALS WITH ALL MODERN EQUIPMENTS
Admissions are going on for limited seats for Boys & Girls. By post & in person. Employed & Unemployed.
COLLEGE ALSO OFFERS TRAINING FOR:-
GRADUATESHIP (B. E.):- AMIE (India) Studentship. Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering, Aeronautical Engg. Part I, II & III, Electronics & Radio Engineering, (IERE-U.K.). Marine Engineering (U. K). Production Engineering (U. K). Naval Architect (U. K). Chemical Engineering (AMII CHEM. E.). Studentship. Section 'A' & 'B' & Metal Engineering (I I M.-India). (All the above courses are recognised by the Govt. of India and all Indian Union States as Equ. to B. E. or B. Tech. Degree).
GRADUATESHIP:- Automobile Engineering. (AMIAE). Studentship, Section 'A' & 'B', A.M.I.M.I. (India):- Diploma Standard in Automobile Engineering (This college is having its own up-to-date laboratory for practicals and also approved examination centre).
STATE BOARD OF TECHNICAL EDUCATION A. P. DIPLOMA.- L C E L M E, L.E.E. & L. C. R. E (Entrance and Final Year). GOVT. OF A. P. DIPLOMAS Civil, Mechanical & Electrical. CITY & GUILDS(London).- Electrical Diploma(L.E.E.). Radio & T. V. GOVT. OF INDIA:- Radio Officer's course. GOVT. OF A. P.:- Agriculture Engineering & Diploma courses in Refrigeration & Air Conditioning Draughtsmanship, Civil & Mechanical.
ADMISSION QUALIFICATIONS:- S.S.C. or H.S.C. or P.U.C. or B. Sc. or Diploma Holders with any subjects.
FACILITIES OFFERED.-
Regular / Morning / Evening classes for Unemployed, Employed & Shiftwise students. Workshop Training, Library, Sports, Hostel facility available & postal students are given facilities to attend our Workshop training during vacations.
OFFICE HOURS:- 8 a.m. to 2 p.m. & 4 p.m. to 8 p.m. Sunday 9 a.m. to 1 p.m.
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS Rs. 4/- CASH OR Rs. 5/- BY M.O.
THE COLLEGE OF ENGINEERS
CHIKKADPALLI, HYDERABAD-500020. (INDIA)
WIPEN CHANDER, AMICE (USA), MIMI, MIBM (I), CGIA (U.K.), MIAE (I).
Officer-incharge.

పంచాంగం

గురువారం, డిసెంబరు 6

స్వస్తిశ్రీ చంద్రమాన ప్రమాది నామ సంవత్సర మార్గశిర శుక్ల ఏకాదశి సాయం త్రము గం. 6.12 ని.లవరకు. తదుపరి ద్వాదశి రేవతి మధ్యాహ్నం గ. 1.25 ని.ల వరకు. తర్వాత అశ్విని, వర్జ్యంలేదు.

దినమంతయూ సర్వ సౌభాగ్యముగా శుభము.

ఉదయము క్రికారంగ సంబంధవిషయ ములకూ, గృహనవనతియందు మార్పులకూ, ప్రయాణములకూ శుభము.

మధ్యాహ్నసాయం సమయములు వ్యాపార పు ఒప్పందములకూ, గృహ ము లు భూములు కొనుగోలుచేయుటకు, ప్రయాణ ములకూ, బహిరంగసభలకూ శుభము.

వ్యాపారరంగంలో ఎండి లంగారములు యథాతథముగా నుండును. మూనెలు, మూడు గింజలు, ప్రత్తి, ఉనపనార, స్టాకులు షేర్ల ధర హెచ్చును.

ఆంధ్ర భూమి

గురువారం 6 డిసెంబర్ 1978

కరుణానిధి : విద్యార్థులు

తమిళనాడురాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అలజడిప్రారంభించారు:- అత్యధిక భాగం స్కూళ్లు, కాలేజీలూ మూసివేశారు:- ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో బలాబలాలుతేల్చుకుంటామనీ, అతని మంత్రివర్గం రాజీనామా చేసే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామనీ విద్యార్థులంటున్నారు:- వ్యవహారం ముదురుపాకాన పడింది:- ఇందుమింయఆ రాష్ట్రంలోని ప్రతిపక్షాలన్నీ రంగంలోకి దిగడంతో వ్యవహారం మరింత గొడవగా తయారైంది:- తమిళనాడుకాంగ్రెస్‌కమిటీవారుమొన్న అఖిలపక్ష సమావేశాన్నొకటి ఏర్పాటుచేశారు:- అందులో సంస్థా కాంగ్రెస్ ప్రతినిధులూ, అన్నా-డి. ఎమ్. కె. వారూ, భారత కమ్యూనిస్టు పార్టీవారూ, స్వతంత్రపార్టీ నేతలూ వివిధ కార్మికసంఘాల ప్రతినిధులూ పాల్గొనడమేకాక, అందరూకలిసి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించడం విశేషం:- "కరుణానిధి ప్రభుత్వం తన ప్రవర్తన మార్చుకుని, విద్యార్థులను అణచివేసే విధానానికి వెంటనే స్వస్తిచెప్పకపోతే, ప్రతిపక్షాలన్నీ కలిసి విద్యార్థి ఉద్యమంలో పాల్గొని పూర్తి మద్దతు నిస్తాయి"అని తీర్మానించారు:- అనగా తమిళనాడులోని రాజకీయ పార్టీలన్నీ సంఘటితమై ఉమ్మడిగా కరుణానిధి ప్రభుత్వాన్ని ప్రతిఘటించడానికి నిశ్చయించాయి:- కరుణానిధి గారికి ఎదురు గాలి బలంగా వీస్తోంది.

ఒక్కుమ్మడిగా విద్యార్థిలోకం యావత్తూ తిరుగబడేసరికి డి. ఎమ్. కె. ప్రభుత్వం యిరకాటంలో పడింది:- ఇది తేలికగా కొట్టివేయదగిన సమస్యకాదు:- క్రిందటి వారం తిరుచ్చిరాపల్లిలోనూ, పాలయంకోట్టైలోనూ, ప్రారంభమైన విద్యార్థిఉద్యమం, అతి శీఘ్రంగా రాష్ట్రమంతటా వ్యాపించింది:- కాలేజి విద్యార్థులతో మొదలై, హైస్కూలు విద్యార్థులను సైతం రంగంలోకి లాగింది:- విద్యార్థులందరిదీ ఒకే ఒక డిమాండు:- కరుణానిధి మంత్రివర్గం తక్షణం రాజీనామా చెయ్యాలి:- కరుణానిధిగారు విద్యార్థుల ఆగ్రహానికి యింతగా ఎందుకు గురైనారు:- నిజానికి తమిళనాడు విద్యార్థులు ఘోరదెబ్బనుండీ ద్రవిడ మున్నేట్ర కడగానికి అందగా ఉంటూ వచ్చారు:- కరుణానిధి హయాములో కలతలు ప్రారంభమైనాయి:- నేటి తీవ్రప్రతిఘటనకు బలమైన కారణం ఉంది:- క్రిందటి సంవత్సరం తిరుచ్చిరాపల్లిలోనూ, పాలయంకోట్టైలోనూ, విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయడంలో పోలీసులు అమానుషంగా ప్రవర్తించి విద్యార్థులను పెక్కు విధాల చిత్రహింస చేశారు:- సర్వత్రా హాహాకారాలు చెలరేగేసరికి, విచారణ జరిపించడానికి కరుణానిధిగారు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించారు:- ఆ కమిషన్ నివేదిక క్రిందటివారం వెలువడింది:- కమిషన్ తీర్పు ప్రకారం, పోలీసులు మితిమీరిన బలప్రయోగంచేసి అకారణంగా విద్యార్థులనూ, అధ్యాపకులనూ కొట్టారనీ, దురుద్దేశంతోనే అలా చేశారనీ, పూర్తిగా రుజువైంది:- "పైచారి" ప్రోత్సాహంతోనే పోలీసులు క్రూరంగా ప్రవర్తించినట్లు భావించడానికి ఆస్కారం ఉందని నివేదికలో సూచించారు:- నిజం బైటపడిన తరువాత విద్యార్థులకు డి. ఎమ్. కె. ప్రభుత్వంమీద సహజంగాపట్టరాని ఆగ్రహం కలిగింది:- ఫలితం రాష్ట్రవ్యాప్త ఆందోళన.

కరుణానిధిగారి ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని చాలావరకూ కోల్పోయింది:- పార్టీ ప్రయోజనాలకోసం ప్రత్యర్థులను అణచివేయడంకోసం, పోలీసుబలాన్ని అక్రమంగా ప్రయోగిస్తున్నదనే పిర్యాదులు ఎక్కువవుతున్నాయి:- అలాంటి తరుణంలో యీ నివేదిక వెలువడింది:- పోనీ, కరుణానిధిగారు విద్యార్థులను శాంతింపచెయ్యడానికితగు చర్యలు తీసుకున్నారా అంటే అదీలేదు:- దురాగతాలకుబాధ్యులైన పోలీసు అధికార్లను కఠినంగా శిక్షించాలికదా:- కేవలం లాంఛనప్రాయంగా ఒకే ఒక అధికారిని సస్పెండ్ చేసి, మరి కొద్ది మందిమీద "డిపార్ట్‌మెంటల్ దర్యాప్తు"చేయిస్తున్నారు:- అది చూసి విద్యార్థులు మరింత రెచ్చిపోతున్నారు:- ప్రతిపక్షాలన్నీ కలిశాయి:- ఉద్యమం తీవ్రరూపం ధరించే సూచనలు కానవస్తున్నాయి:- మద్రాసు నగరంలో పోలీసులూ, విద్యార్థులూ అనునిత్యం సంఘర్షిస్తున్నారు:- డి. ఎమ్. కె. పార్టీవారు గూండాలను రంగంలో దించి విద్యార్థులమీద దౌర్జన్యం జరిపిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు:- గూండాలు ప్రవేశించిన మాట వాస్తవం:- వ్యవహారం యింకా ముదిరితే, రంగంలోకి కార్మికవర్గాలవారూ ఉభయకమ్యూనిస్టు పార్టీలవారూ దిగుతారు:- పరిస్థితులు అదుపు తప్పకమునుపే కరుణానిధిగారు విద్యార్థినాయకులతోనూ, ప్రతిపక్ష నాయకులతోనూ సంభాషణలు జరిపి, గతంలోని అన్యాయాలకుపరిహారంగా తగుచర్యలు తీసుకుని, నలుగురికీ సమ్మతమైన రీతిలో సమస్యను పరిష్కరించాలి:- దమన నీతిపల్ల సమస్యలు మరింత బిగుసుకుపోయి, ద్వేషాలు యింకా పెరుగుతాయి.

వివిధ విధానసభలకు 40ఖాళీలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

వివిధ రాష్ట్రాలవిధానసభలలో నిన్నటి వరకు నలుబది ఖాళీలున్నాయి. ఇందులో ముప్పదిఐదు సభ్యుల మృతివల్ల ఏర్పడినవి. నాలుగు సభ్యుల రాజీనామాలవల్ల, ఒకటి రోస్టు తీర్పువల్ల ఏర్పడినవి.

ఐదు విధానసభలకు ఆరు ఉపఎన్నికలు జరుపడానికి తేదీలను ఎన్నికల కమిషన్ నిర్ణయించినది.- మహారాష్ట్రంలోని సావంతవాడి, సాంగోలానియాజరవర్గాలలో ఈ నెల 18వతేదీన, తమిళనాడులోని కోయంబత్తూరు పశ్చిమ నియోజకవర్గంలో డిసెంబరు 9 వ తేదీన, గుజరాత్‌లోని మాండ్విలోయానెల 9వతేదీన, మధ్యప్రదేశ్‌లోని "హాట్"లో ఈనెల 16వతేదీన, రాజస్థాన్‌లోని భరతపూర్‌లో ఈనెల 20వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలనను ఎత్తివేసిన తర్వాత ఆ రాష్ట్రం పి ధాన సభకు ఏర్పడిన ఎనిమిది ఖాళీలలో ఆరింటికి ఉపఎన్నికలు జరుపుతారు. న్యాయశాఖమంత్రి దేవరాజ్‌సింగ్‌పాటిల్ యీ సీమాదారాన్ని లోక్‌సభలో తెలిపారు.

ఉత్తరప్రదేశ్ విధానసభకు తర్జీ చేయవలసిన ఆరుఖాళీలను ఇప్పుడు తర్జీ చేయబోవడంలేదు. 1974 ప్రారంభంలో ఆ రాష్ట్రంలో జరగవలసిన ఎన్నికలు జరగలేదు.

1974 లో పోలెండ్ సుండి అధికంగా ఎరువుల సరఫరా

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 (పి.టి.ఐ)

పోలెండ్ నుండి వచ్చే సంవత్సరం ఇతోధికంగా నత్రజని ఎరువుల సరఫరా జరగవలసి ఉన్నది

వాణిజ్యశాఖ కార్యదర్శి పి. శాయిబాబ్వాసకం ప్రకటనిచ్చారంటే విన్న ఇక్కడి కర్షకులు ప్రారంభి-చిన పోలెండ్ పరిస్థితి పెనివయాన్ని మారక ప్రాయంగా దెప్పి నట్లు విశ్వసనీయంగా తెలుసున్నది

వచ్చే సంవత్సరం వాణిజ్యపరిస్థితి ఉధృతం ఉత్పత్తులోపలనిలో దాని సే ఉత్పత్తులు ముగిసే సమయం సగా ఎంతమేర ఎరువుల సరఫరా జరుగుతో పోలెండ్ ప్రతినిధులు తన్నగలరు కేంద్ర రోజులపాలు జరిగుతాయి ఉత్పత్తి జేశాంమర్య బ్యాపార పరిస్థితి గం సంవత్సరం 75 శాతం దూరాయం మేం ఉండగా, 1974లో దానిని పంద శాతానికి పెంచాలని అనుకున్నారు.

ప్రస్తుత మార్కెట్‌లో ధరలు కాస్త తూచు కొనడంపట్ల ఉత్పత్తి జేశాంమర్య బ్యాపారపరిస్థితి గం సంవత్సరం 75 శాతం దూరాయం మేం ఉండగా, 1974లో దానిని పంద శాతానికి పెంచాలని అనుకున్నారు.

వీరశైవ సాహిత్య సంకీర్తన సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 5

వీరశైవ సాహిత్య సంకీర్తన సంఘం రజతోత్సవాలు యీనెల 9వ తేదీన సి.వి. హాస్టల్‌లో జరుగుతాయి.

టీచర్లకు జీతంపై శిక్షణ సౌకర్యం రద్దు

క్యామసుందర్‌రావు విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 5

1974-75 విద్యా సంవత్సరం నుండి బి.ఇడి. శిక్షణ పొందుతున్న టీచర్ల జీతాలను ఆపివేయాలని ఉత్తర్వులు జారీ చేయడముద్వారా ప్రభుత్వం తెలంగాణా టీచర్లపై మరోసారి దెబ్బతీసినదని తెలంగాణా టీచర్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. క్యామసుందర్‌రావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

స్వల్పకాలిక బి.ఇడి. తరగతులు రద్దు చేయడంవల్ల తెలంగాణా టీచర్లు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ శ్రీ కె. ఉయప్రకాశరావు అండ్ కంపెనీ

5-12-1973

తెల్ల జొన్నలు	140-00	150-00
పట్టి పప్పు "	75-00	98-00
పసుపు	400-00	485-00
కందులు	140-00	150-00
ఎర్ర కందులు చిన్నవి	130-00	135-00
పెసలు	170-00	182-00
మినుములు	175-00	180-00
శనగలు	228-00	230-00
ఉలవలు	128-00	128-00
వేర్లకు	130-00	200-00
నల్లలు	78-00	86-00
తైదలు	81-00	87-00
మొక్క జొన్నలు	85-00	90-00
మిర్చి	165-00	300-00
చింతపండు	270-00	300-00
ఎల్లిగడ్డ	280-00	350-00
ఉల్లిగడ్డ	45-00	60-00
కసుమలు	245-00	248-00
నువ్వులు	300-00	320-00
ఆముదాలు	250-00	251-00
పెద్ద కందిపప్పు	225-00	235-00
చిన్న కందిపప్పు	200-00	205-00
మినప పప్పు	200-00	240-00
పెసర పప్పు	250-00	260-00
శనగ పప్పు	250-00	260-00
నిరశనగ పప్పు	200-00	208-00
ధనియాలు	215-00	230-00
ఇలాతిలాయ.	190-00	230-00

హుసాక్‌కు స్వాగతం

(15 పేజీ తరువాయి)

అధికేత హోటల్‌లో ఇర్కుత్ మనస్వాగతం లభించింది. సైనిక వందనం ఇత్యాది రాజమర్యాదలు లభించాయి. ఆయనకు స్వాగతమిచ్చుంగా మిలిటరీబ్యాండ్ ఉభయ దేశాల జాతీయగీతాలను ఆలపించింది.

డాక్టర్ హుసాక్ అనంతరం విమానాశ్రయం నుండి భారతీయత్వకమైన లాన్సర్ నార్ దర్శించిన అనంతరం రాజభవన్ చేరుకున్నారు. విమానాశ్రయం నుండి లాన్సర్ వరకూ, తిరిగి రాజభవన్ వరకూ గల మార్గమంతటా ప్రజలు డాక్టర్ హుసాక్ పట్ల గౌరవ సూచకంగా హర్షధ్వానాలు చేశారు.

డాక్టర్ హుసాక్ రేపు రామచంద్రాపురంలోని ఇండియన్ హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థను సందర్శించి మధ్యాహ్నం బెంగుళూరు బయలుదేరి వెళతారు. హెవీ ఎలక్ట్రికల్స్ సంస్థ చెకోస్లవేకియా సహకారంతో నిర్వహింపబడుతున్న విషయం పాఠకులకు విదితమే.

సుబ్రహ్మణ్య దేవాలయంలో మహాకార్తీక ఉత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 5

సికింద్రాబాద్, స్కందగిరిలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో యీనెల 8వ తేదీ శనివారంనాడు మహా కార్తీక ఉత్సవాలు జరుగుతాయి. ఉదయం 6.30 నుండి గణపతి పూజ, హోమం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్ర నామార్చన జరుగుతాయి. సాయంత్రం రుద్రసేవ, దీపతల ఊరేగింపు, జ్వాలా తోరణం జరుగుతాయి.

ఆగమపండితులు అచి నరసింహాచార్యుల అస్తమయం

హైదరాబాదు, డిసెంబర్ 5

ప్రముఖ సంస్కృత విద్వాంసులు, పాండిత్యభాగమాత్ర పండితులు శ్రీమాన్ అచి నరసింహాచార్యులు డిసెంబర్ 8 వ తేదీనాడు పరమపదించారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు.

శ్రీ నరసింహాచార్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ సలహా మండలిలో అ మండలి ఏర్పడిననాటి నుండి సభ్యులుగా ఉంటూ వచ్చారు. ఆయన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి, రాష్ట్రంలోని ఇతర అనేక ఆలయాలకు ఆస్థానయజ్ఞాచార్యులు. ఆయనకు ఏడుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

నిరుద్యోగులకు టాక్సీల సరఫరా పథకం

హైదరాబాద్ డిసెంబర్ 5

నిరుద్యోగులైన విద్యావంతులకు ఉపాధి కల్పించే కార్యక్రమం కింద ఇద్దరు నిరుద్యోగ అంబాసిడర్ కారు పీపియర్ టెస్టింగ్ కారు, ఐదారు ఆటోరిక్షాలు జారీ చేసి ఆటోరిక్షాలను ఒక రూపాయి ఆటో ఛార్జీ మంజూరు చేయడానికి నిర్ణయించి తెలియజేశారు.

తమ నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోవాలనుకొనే విద్యావంతులు జారీ చేసి పరిష్కరించుకొనే నిమిత్తం పేద మధ్యతరగతి కుటుంబాలు దరఖాస్తులు పెట్టుకోవలసి వుంటుంది

దరఖాస్తు పారాలను ప్రభుత్వానికి పోస్టు ద్వారా కాని "కార్యదర్శి రవాణా కార్యాలయం 8-3-19 మోతీఖాన్ సర్కిల్ హైదరాబాద్ స్కూటర్ లైన్ థియేటర్ రోడ్డు" అడ్రసుకు "పరిశ్రమల డైరెక్టర్, స్వయం ఉపాధికల్పన పథకం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ హైదరాబాద్" అడ్రసుకు పేరువేసి గా ఈ నెల 10వ తేదీలోగా అందజేయాలని తెలిపారు.

"నగరంలో సర్కస్ డిసెంబర్ 10 వ తేదీ వరకు వుంటుంది"

సూపర్ గ్రాండ్ సర్కస్

పరేడ్ గ్రౌండ్ హైదరాబాద్

చలి ఎక్కువగా వున్నందున

ప్రదర్శన వేళలు

రోజూ 2 ఆటలు 3.00, 6.30

శని, ఆది సెలవు రోజుల్లో ఉ: 10.30గం

విశేష ఆట

అడ్వాన్స్ బుకింగ్

ఉ 9.00 నుండి మ: 12.00 గం వరకు

ఇక్కడ అలాగే కౌంటర్ అన్ని రూపాలు

ఇక్కడ లభిస్తాయి

టికెట్లలోనిముందుఉన్నవంతంతక్కువగా

హైదరాబాదులో పదర్శించబడుతు

విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు

హైదరాబాద్ టెలిఫోన్స్

6.12 1978 ఉదయం. 8.00 గంటల నుండి

డిలే ఎంక్వియరీ అండ్ ట్రంక్ డిలే సర్వీసుల

ప్రవేశ పెడుతున్నారు.

ట్రంక్ కాల్ డిలే ఎంక్వియరీకు డయల్ 188

ఈ సర్వీసు ట్రంక్ కాల్స్‌పైన అందరా డిలేం మారిస్తుంది

మూడుకంటే ఎక్కువ మార్పులకు డయల్ 181

ఒకవేళకనే బుక్ గా మూడుసంగతులో ఎక్కువైన ఏదైనా మార్పు జరుగుతుంది తప్పకుండా డయల్ 1818 చేయండి

1 రద్దు చేయుట

2. కనెక్షన్ మార్పు

3. సబ్స్క్రయిబ్ కి పి/అర్జ్ నెంబర్

4. కాలింగ్ నెంబర్ మార్పు

5. ఒక మార్పు కనుగుంటే కోరిన కాల్ మరియు కాల్ పూర్తి అయినట్లు అనకపడుతుంటేట్లుగా ఇతర డెరక్షన్లు మరియు

6. కాలు, కాల్ రద్దు

మార్పుకొరకు: అపొరేటర్ కు కాల్ చేసి కావలసిన కాలికి ఆధారమైన సరైన సర్వీసు కోడ్ డయల్ చేయండి

మీకు రక్షణ అవసరం!

ఔను! ఈ విపరీతమైన చలికాలంలో జలుబు చేసువాతావరణాల నుంచి మీకు రక్షణ అవసరం

దేశంలో పేరుగాంచిన వివిధ మిల్లులు తయారుచేసిన

బ్లాంకెట్లు-స్వెట్టర్లు

కొని ఉపయోగించి మీకు మీరు రక్షణ పొందండి

మంచి సరుకు మావద్ద లభిస్తుంది

janata bazzar

జనతా బజార్

-షాపింగుకు సాటిలేనిది-

సంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్-1

అందరికీ ఒకే సరసమైన ధర పురుషులకు టైలరింగ్ పని కూడా చేయబడుతుంది

ఈరోజు బయట గడపదలుచుకున్నారా?

అయితే మా రెండు మోడల్సు నుండి ఎన్నుకొండి

కలిప్సో ఫియస్టా

రేడియో శేష ఆంప్లిఫయర్‌తో పని చేయు 4-స్పీడ్ రికార్డ్ ప్లేయరు అన్ని సైజుల మరియు స్పీడ్‌ల రికార్డులను వాడవచ్చును ఎనిమైన్స్ గాని బ్యాటరీ మోడల్‌లో గాని పొందుకును. అందమైన కాబినెట్‌తోటు.

పేరుగ తీసివేయదగిన అంతి పెండెంట్ 4-స్పీడ్ రికార్డు ప్లేయరు అందమైన మరియు మంచి శబ్దమునిచ్చు ఆంప్లిఫయరు తేలికైన పికప్ ఆర్మ్‌లు గలిగి ఎనిమైన్స్‌తో గాని బ్యాటరీ మోడల్ తో గాని పనిచేయును రెండు రంగులుగల నలుచదరపు కాబినెట్.

His Master's Voice

78 క్రిస్మస్ రికార్డులు ఆమోదంపొందిన డీలర్లవద్ద అమ్మకానికి గలవు:-

ఆమోదిత డీలర్లు:- హైదరాబాద్:ప్రేమ్ "ఎన్" ట్యూన్, జి పి ఓ ఎదుట, ఆబిడ్ రోడ్, హైదరాబాద్; కాశీదాస్ రేడియోస్ సుల్తాన్‌బజార్, గుడ్డి మూడియాస్.సొంత అంత మ్యూజిక్, లేడి హైదరీక్షత్ ఎదుట ఆబిడ్‌రోడ్. ఇంపల్ మ్యూజికల్ మార్ట్ మొజంజాహీ మార్కెట్, జి. కె. మ్యూజిక్స్ ఆబిడ్‌రోడ్, సికింద్రాబాద్: కాశీదాస్ వి. పురోహిత్, రాష్ట్రపతిరోడ్; రాడికో, రాష్ట్రపతిరోడ్. వరంగల్: రాజా ఎంక్లాసిక్స్ జి పి ఎస్ రోడ్, నిజామాబాద్:జాన్ రేడియో అండ్ అప్లియెన్సెస్ కుమారగల్లి.రేడియో సెంటర్ స్టేషన్‌రోడ్, ఖమ్మం: వెంకటేశ్ రేడియో అండ్ ఫర్నిచర్ వర్క్స్, గాంధి చౌక్, కృష్ణా ఏజన్సీస్,గాంధి చౌక్ మహబూబ్‌నగర్: శ్రీ లక్ష్మి ఏజన్సీస్.

ఉద్యోగం

బాగా అమర్చిన అఫీసెట్ ప్రింటింగ్ ప్రెస్‌కు అనుభవం: యోగ్యత కలిగిన మెషిన్ మెన్ కావలెను. అనుభవం, సామర్థ్యాన్నిబట్టి జీతం వుంటుంది. వెంటనే సియాసత్ అఫీసెట్ ప్రెస్. ఫోన్ 47114కు దరఖాస్తు పంపవలెను.

పురపాలక సంఘం, తాండూరు

నెం. ఇ./400/78. తేదీ: 1-12-78.

టెండరు నోటీస్

దిగువ తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లను తాండూరు మున్సిపల్ ఆఫీసులో రిజిస్టరయిన కంట్రాక్టర్లనుండి తీసుకొనబడును టెండర్లను కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్ పేరిట దిగువ సంతకములుచేసినవారికి తేదీ: 22-12-78లోపున మధ్యాహ్నం 3.00 గంటలలోపుగా పురపాలక సంఘం కార్యాలయంలో అందచేయాలి అట్టి టెండరు అదేరోజున మధ్యాహ్నం గం: 4.00 లకు, టెండర్లు దాఖలు చేసినవారి సమక్షంలో గాని లేక వారి వకీళ్లు సమక్షంలోగాని తెరవబడును. టెండరు ఫారములు తేదీ: 19-12-78 నుండి తేదీ: 21.12.78 వరకు ఆఫీసువేళలలో పొందవచ్చును.

ఏది కారణములు చూపకుండా ఏ టెండరు లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు దిగువ సంతకం చేసినవారికి హక్కుగలదు.

నెం.	పనిపేరు	అంచనా మొత్తం	టెండరు ఫారావతు	షెడ్యూల్ ఖరీదు	డిపాజిట్	కాంట్రాక్టు
1.	పుల్లమ్మబొడ్డి యందలి కూరగాయల మార్కెటు దుకాణములు నిర్మించుట.	రు. 48,000/-	రు. 1150/-	రు. 15/- + సేల్స్ టాక్స్		6నెలలు ఎల్.ఎస్.
2.	పుల్లమ్మబొడ్డి యందలి కట్టబడిన కూరగాయల మార్కెటు దుకాణములకు షట్టర్లు అమర్చుట.	రు. 10,500/-	రు. 270/-	రు. 10/- + సేల్స్ టాక్స్		2నెలలు ఎల్.ఎస్.

కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్

తాండూరు

34వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

1974 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

తిరువ యిచ్చిన వివరాల ప్రకారం ఎగ్జిబిషన్ ఆఫీసులో 40 రోజుల ఎగ్జిబిషన్ గడువుకు దిగువతెల్పిన ప్రదేశాలు వేలంవేయబడును. స్థలాలకు దరఖాస్తు తీసుకొనుటకు ఆఖరు తేదీ: 19.12.1978 సాయంత్రం 5.00 గంటలు.

వరుస సంఖ్య	స్థలం	డిపాజిట్ మొత్తం	వేలం తేదీ
1.	నాన్-వెజిటేరియన్ హోటల్	రు. 1,500-00	20.12.1978
2.	ఐస్‌క్రీమ్ బార్స్ అండ్ కూల్‌డ్రింక్ బార్స్	రు. 1,000-00	21.12.1978
3.	టాప్స్, స్వీట్స్‌తోసహా శాకాహార హోటల్స్	రు. 1,500-00	22.12.1978
4.	బాట్ రంబార్	రు. 1,500-00	22.12.1978
5.	కర్రిపప్పుతోసహా బేకరీస్	రు. 150-00	23.12.1978
6.	ఫ్రైడ్ ఫిష్	రు. 500-00	23.12.1978
7.	స్వీట్‌మీట్ షాప్	రు. 1500-00	23.12.1978
8.	సుగర్ క్యాండీ	రు. 150-00	24.12.1978
9.	సుగర్‌కేన్‌జూస్ (విద్యుత్‌యంత్రాంతో)	రు. 300-00	24.12.1978
10.	సుగర్‌కేన్‌జూస్ (చేతితో)	రు. 100-00	24.12.1978
11.	పోప్ కార్న్	రు. 500-00	25.12.1978
12.	సైకిల్ స్టాండ్	రు. 500-00	25.12.1978
13.	పాన్‌షాప్	రు. 100-00	25.12.1978

అన్ని స్థలాలకు వేలం సమయం ము: 3.30 గంటలు. కోరిన డిపాజిట్ మైకం, వేలం ప్రారంభమునకు అర్ధగంట ముందుగా ఎగ్జిబిషన్ సొసైటి ఆఫీసులో చెల్లించి పొందినట్టి రసీదును వేలం సమయంలో కోరినప్పుడు చూపించవలెను. గెలుపొందు పాటదారు పాట మైకం పూర్తిగా వేలం ప్రదేశంలో చెల్లించాలి. లేనియెడల స్థలాన్ని తిరిగి వేలంవేయబడును. మళ్ళీ వేలంలో ఎగ్జిబిషన్ సొసైటికి వచ్చే నష్టాన్ని అతను భరించవలసి వుండును. ఇతర వివరాలు ఎగ్జిబిషన్ కార్యాలయంనుండి పొందవచ్చును.

ఫోన్: 42015, 41553

గౌరవ కార్యదర్శి

GOVERNMENT OF MADHYA PRADESH, DIRECTORATE OF

MADHYA PRADESH STATE LOTTERIES

RESULT

Following are the results of FIFTY SECOND Draw of Madhya Pradesh State Lotteries held at Ujjain on 2nd December, 1973.

FIRST PRIZE (One)
Rs. 1,00,000 CASH OR ONE constructed 3-room house in Arera Colony, Bhopal And one Ambassador Car.
TT-0129213

CONSOLATION PRIZES (5)
Rs. 1,000 Each.
QQ-0129213
RR-0129213
SS-0129213
TT-0129212
TT-0129214

SECOND PRIZE (One)
Rs. 20,000 Cash
SS-0114288

CONSOLATION PRIZE (5)
Rs. 500 Each
QQ-0114288
RR-0114288
SS-0114287
SS-0114289
TT-0114288

THIRD PRIZE (One)
Rs. 3,000 Cash
TT-0197963

FOURTH PRIZE (Four)
Rs. 1,000 Each
QQ-0145122
RR-0247825
SS-0149613
TT-0100165

FIFTH PRIZE (80)
Rs. 100 each
(All tickets in series QQ, RR, SS & TT which have the following combination as their last FOUR (digits).
QQ-2677
RR-7268
SS-5875
TT-5851

SIXTH PRIZE (2,400)
Rs. 50 Each
(All tickets in series QQ, RR, SS & TT which have the following combinations as their last THREE digits)
QQ-150 QQ-670 QQ-924
RR-082 RR-692 RR-934
SS-054 SS-676 SS-967
TT-191 TT-586 TT-744

RESULT OF FIRST WEEKLY DRAW OF 52nd DRAW HELD ON 17-11-1973

FIRST PRIZE — Four — Rs. 3,000 Each
QQ-0261960 RR-0196083 SS-0284143 TT-0264831
SECOND PRIZE — FOUR — Rs. 1,000 each.
QQ-0104303 RR-0153614 SS-0170949 TT-0187244
THIRD PRIZE — EIGHT — Rs. 500 each
QQ-0187123 RR-0164797 SS-0210099 TT-0224360
QQ-0107630 RR-0277922 SS-0225169 TT-0125964

RESULT OF SECOND WEEKLY DRAW OF 52nd DRAW HELD ON 24-11-1973

FIRST PRIZE — FOUR — Rs. 3,000 each
QQ-0136414 RR-0220108 SS-0291120 TT-0263016
SECOND PRIZE — FOUR — Rs. 1,000 each
QQ-0193099 RR-0151746 SS-0206952 TT-0131239
THIRD PRIZE — EIGHT — Rs. 500 each
QQ-0239457 RR-0176807 SS-0164598 TT-0222650
QQ-0213485 RR-0164832 SS-0208312 TT-0183573

The results published in the Madhya Pradesh Gazette shall be deemed to be the official announcement of the result of the Draw.
LIST OF AGENTS WHO HAVE PURCHASED THE HIGHEST NUMBER OF TICKETS OF M.P. STATE LOTTERIES IN THE 52nd DRAW.
1. M/s. M.P. Raffle Enterprises, Jawarganj Jabalpur 2. Shri Iqbalchand Khurana. 3, Khursheed Market New Delhi. 3. Kalyan Agency Calcutta.
MADRAS AND ANDHRA PRADESH: Sugal Lottery Agency, Madras, Gautam Jewellers, Madras, Manek Chand Mahar, Madras, Vana Durga Agency, Vijayawada-2 Sri Parashnath Lottery Centre, Narsapur, Ch. Mohan Raju Vijayawada-2, Ganesh Agency, Vijayawada, Paradise Lottery Centre, Secunderabad, Kamal Traders Hyderabad, Uttam Agency, Hyderabad Shankar Agency, Coimbatore-1, L.K.S. Gani Coimbatore, P. V. Thakkar Coimbatore, Neeta Traders, Hyderabad.

Sd/- A. P. SINGH.
Deputy Director, M.P. State Lottery.

ATTRACTIVE PRIZES OFFERED IN THE NEXT DRAW

FIRST PRIZE — Rs. 1,00,000 SECOND PRIZE — Rs. 20,000 THIRD PRIZE — Rs. 5,000.
WEEKLY DRAW — TWO FIRST PRIZE (4) Rs 5,000 EACH.
AND MANY OTHER THOUSAND PRIZES:
THREE PRIZES GUARANTEED IN EVERY 1,000 TICKETS 53rd DRAW ON 6-1-1974.
WEEKLY DRAW ON 18-12-1973 & 27-12-1973.

ప్రయోజనకరమైన పథకాలకు నగదు సొమ్ము

జీవనాభివృద్ధికి అవకాశాలను కల్పించుకోవాలనే వాంఛగలిగి శక్తి, సామర్థ్యంతో కష్టపడి పనిచేసే యువకులను స్టేట్ బ్యాంక్ ఆహ్వానిస్తోంది...వారికి అవసరమైన సొమ్మును నగదుగా లభింపచేసేందుకు అది సిద్ధంగా వుంది.

అలాంటి యువకులు రూపొందించే పథకాలను ఆర్థిక సహాయంతో ఆదుకొనేందుకు స్టేట్ బ్యాంక్ వద్ద ఎన్నో ప్రణాళికలున్నాయి. సమాజావసరాలకు తోడ్పడే పథకాలు గల యువకులు బ్యాంక్ నుండి ఆర్థిక సహాయం పొందవచ్చు. ఈ ప్రణాళిక క్రింద వ్యవసాయం, పందుల పెంపకం, కోళ్ళ పెంపకం, పశువుల పెంపకం, తోటలను పెంచడం మరియు లఘు పరిశ్రమలు, రిపెయిరింగ్, సర్వీసింగ్ సదుపాయాలు, వాణిజ్య వస్తువుల కొనుగోలు, అమ్మకం, వ్యాపార యత్నాలు, ట్రాన్స్‌పోర్ట్ మొదలగు వాటిలో ఆసక్తిగల వారికి ఆర్థిక సహాయం లభిస్తుంది.

మీవద్ద కూడా ఏదైనా ప్రయోజనకరమైన పథకం ఉన్నట్లయితే ఉద్యోగాన్వేషణలో కాలాన్ని వృథాచేయక స్టేట్ బ్యాంక్ నుండి ఆర్థిక సహాయం పొంది స్వయంగా అవకాశాలను కల్పించుకొని ఉజ్వలమైన భవిష్యత్తును సృష్టించుకోండి.

వివరములకు నేడే మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫీసును సంప్రదించండి.

స్టేట్ బ్యాంక్

BTARS-5.431 TL

రష్యాతో ఒప్పందాలకు రంగా సమర్థన

నిడుదవోలు డిసెంబర్ 5 పత్రికా ప్రతినిధి

సోవియట్ యూనియన్‌తో భారతదేశం తుదిరూపునున్న ఒప్పందాలను పౌరసరఫరాల శాఖ మంత్రి రంగా గట్టిగా సమర్థించారు.

"1965 1971 యుద్ధాల సమయంలో పశ్చిమ రాష్ట్రాలు చేసిన అనుకూలతను గుర్తుచేసుకుంటే ఎదేశానికుండా సోవియట్ యూనియన్‌తో ఒప్పందాలు ఎలా వ్యతిరేకిస్తగలరు?" అని ఆయన అన్నారు.

"రష్యాలేక పశ్చిమరాష్ట్రాల దయపైనే లక్షలు భారతదేశం స్వతంత్రంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్న దృఢ సంకల్పాన్ని నువ్వు విశ్వసించి అమెరికా మద్దతు ఇవ్వాలి" అని ఆయన అన్నారు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్ ఎయిర్ ఫోర్స్ ఎత్తడమీ హాళ్ళు, పెగా ప్యాలస్, సికిందరాబాద్-8 తాడు దీదరిలోని కొన్ని భవనాలకు మార్పులు చేర్పులు చేయుటకు కిందటి పాత్రల సమర్పణకు సంబంధించిన వివరాలు 15-12-78 వరకు కోరబడుచున్నవి. వివరాలకు 29-11-78 నాటి ఇండియన్ డేలీ వర్తమాన చూడండి

davp 683(465)73

రహాత్

రోజూ ఉదయం 11-00 గంటలకు

వసంతసేన

నాగేశ్వరరావు పద్మిని అంజలి

కమల్

రోజూ ఉదయం 11-15 గంటలకు

పిల్లా ? పిడుగా ?

ఉమామహేశ్వరి

జ్యోతిలక్ష్మి రామకృష్ణ

సాగర్

రోజూ ఉదయం 11-30 గం

శ్రీకృష్ణ దేవరాయలు

ఉమామహేశ్వరి

అప్సర

రోజూ ఉదయం 11-30 గంటలకు

రివాల్వర్ రాణి

విజయలలిత, రాజబాబు విజయచందర్ ప్రభాకరరెడ్డి

LONG LIVE THE CLIMATIZER

the climate creator

built specially for the great, rugged Indian indoors

Compare your Climatizer to any air conditioner. The self-proclaimed Number Ones and Twos included.

The grille is functional and strong. Won't crack or chip in handling.

The controls are operated by sensible, easy-to-turn knobs. Not by fancy buttons that get stuck, or pop right out.

For greater corrosion-resistance, its parts and components are made of sturdier, heavier-gauge materials. That's why your Climatizer weighs more. It's built to last.

Its refrigeration system is a beauty. Developed through years of research and experience. Its robust compressor is married to a system that's specially designed, sized and balanced to work at very low discharge pressures. With the minimum of strain, or problems.

Yes. Your Climatizer is tough to beat. It's a better performer. And is quieter, too.

Check for yourself. Ask around. And enter the age of the Climatizer.

It's here to stay.



BLUE STAR

BOMBAY • CALCUTTA • NEW DELHI
MADRAS • SECUNDERABAD
JAMSHEDPUR • AHMEDABAD
KANPUR • COCHIN • BANGALORE
GAUHATI

అమ్మకపు ప్రదేశాలు : బ్లూ స్టార్ లిమిటెడ్ ఆంధ్ర ప్రదేశ్ ఆఫీసు: 1-1-117/1, పద్మావతి టేకిరోడ్, సికింద్రాబాద్-500003 ఫోన్ 78891 * సికింద్రాబాద్ క్లబ్ లిమిటెడ్ కంట్రోల్ బ్యూరో, పద్మావతి రోడ్ * ఎమ్మెస్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్: రాష్ట్రపతిరోడ్ * అవంతి ఫూడ్ ప్రాసెసింగ్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ కోఠి రోడ్ * బిహారీ విజయ ఎంటర్ప్రైజెస్: ఆఫీసర్స్ లేన్ * ఇండస్ పాలిమర్ టెక్ వింగ్స్ పాలం పాపయ్య వీధి, ఫోన్ 499 * పశ్చిమగోదావరి జిల్లా: ఆర్ ఎంటర్ప్రైజెస్ భీమవరం * గుంటూరు: శ్రీరామ్ ఎయిర్ కండిషనింగ్: రైల్వేస్టేషన్ అండ్ కంపెనీ: 4/5 బ్రాడీపేట 4/5 లైన్: అరండల్ పేట * హైదరాబాద్ తెలంగాణ టెక్నో కాస్ట్ మషీనరీ కార్పొరేషన్ రోడ్: * యూనివర్సల్ హార్డ్‌వేర్స్ సేవన్‌రోడ్: ఫోన్: 44139 * కర్నూలు: నాలాని ఎంటర్ప్రైజెస్ శ్రీ వెంకటాచలపతి రావు బజార్ * నెల్లూరు: ఎలక్ట్రికల్ వేజ్ కాన్సెప్ట్ కంపెనీ వీధి, టంకోడ్ * సికింద్రాబాద్: కృష్ణ ఎలక్ట్రికల్ సోర్స్ స్టేషన్ రోడ్; పటేల్ స్ట్రీట్ * రాజమండ్రి: గోదావరి ఎంటర్ప్రైజెస్ బజార్, తాళ్ళరేవు పాలెం * తణుకు: మారుతి ఎంటర్ప్రైజెస్, స్టేషన్ రోడ్ * విజయవాడ: ఆటోమేటిక్ లిమిటెడ్: 17/268 నాగేశ్వరరావు పంతులు రోడ్, గాంధీనగర్ * విశాఖపట్నం: మెకానో రెఫ్రిజిరేటర్ కంపెనీ, 47-16-7 ద్వారకా నగర్ * వరంగల్: ఆసియా ఎలక్ట్రికల్ ఇంజనీర్స్, జయప్రకాష్ నారాయణ్ రోడ్.

రైతు మొక్క మిత్రుడు

కిర్లోస్కర్ కేయస్ మోనోబ్లాక్ పంపులు

IS:6595



కిర్లోస్కర్

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
దేవాస్ (మధ్య ప్రదేశ్)

PRATIBHA 203-1-TEL

అరవై సంవత్సరాల క్రితం భారతదేశంలోని మొట్టమొదటి ఉక్కు కర్మాగారాన్ని జంషెడ్‌పూర్‌లో ప్రారంభించిననాటినుండీ టాటా స్టీల్ స్వయం శక్తినే నమ్ముకోవాలన్న సంప్రదాయాన్ని రూపొందించింది.

అనేక సంవత్సరాలపాటు దేశంలోని ఏకైక ఉక్కు కర్మాగారమైన టాటా స్టీల్‌కు కావలసిన అనేకానేక ఉపకరణములను లభ్యపరచే అనుబంధ పారిశ్రామిక సంస్థలు లేనందువలన తమ అవసరాలకనుగుణమైన విధిభాగాలను టాటా స్టీల్ తమంతట తామే తయారుచేసుకోవలసి వచ్చింది.

నేడు కూడా టాటా స్టీల్ ల్యారీ కార్, పుషర్ కార్ మొదలుకొని పెలైటింగ్ కిల్న్, మడ్ గన్, రాకింగ్ షియర్ వరకూగల అనేకానేక ఉపకరణములను స్వయంగా డిజైన్ చేయడమేగాకుండా తయారుచేస్తోంది.

ఈ విధంగా భారతదేశపు ఆర్థిక పటిష్టతను స్వయం శక్తితో సాధించడంలో సహకరిస్తామని అరవైఆరు సంవత్సరాల క్రితం టాటా స్టీల్ చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోంది.

టాటా స్టీల్

TATARS-75.4 TL

అంజలి
రోజూ ఉదయం 10.30 ఆట
ఉపాయంలో అపాయం

సంగం
మొదటిసారిగా ఉదయం ఆటలు
రోజూ ఉదయం 11.30 గంటలకు
సీతారామ కళ్యాణం
ఎన్. టి. రామారావు, జి. రోజారమణి

నేడే చూడండి — నేడే చూడండి
నాగిరెడ్డి చక్రపాణి సమర్పించు
విజయవారి
గంగ మంగ
అనుదీప్ నిర్మాత
శాంతి — శ్యామ్ — రాజేశ్వరి
ఆటలు 3.00, 6.15, 9.30
నవీన్-వరంగల్ — సుందర్-అమ్మం — విజయ-నిజామాబాద్
వి. మండేశ్వరరావు అండ్ పార్టీ

విజయవంతమైన 9వ సంయుక్త వారం
దాక్షాయణి బాబు
రోజూ ఆటలు 2.30, 6.15, 9.30
వెంకటేశ — ప్యార్ డైట
శ్రీనివాస — అంబే — అశోక్
వరంగల్ — అమ్మం — నిజామాబాద్
అశోక్-మహబూబ్‌నగర్

7వ సంయుక్త వారం
మేము మనుషులమే!
కమల్ — చిత్రాణి
ఆటలు: 2.30, 6.00, 9.30
నరోజ్ వెంకటలక్ష్మి పిక్చర్ ప్యాలస్
వరంగల్ — అమ్మం — నిజామాబాద్

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల
మొదటిసారిగా నాగభూషణం ద్విపాత్రాభినయంతో
శ్రీవిజయసారథి పిక్చర్స్ (ప్రైవేట్) లిమిటెడ్ వారి
పులిమేల
దర్శకత్వం వంశీ — సంగీతం మణిశర్మ
త్రినేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్



కమల్-హైదరాబాద్ — సాగర్-హైదరాబాద్ — చిత్రాణి-నిజామాబాద్
రామా-వరంగల్ — శ్రీనివాస్-అమ్మం
ఆటల సమయములు: కమల్ 11.45, 3.15, 6.30, 9.45
సాగర్: 11.00, 2.30, 6.00, 9.15 — చిత్రాణి: 3.00, 6.15, 9.30 — ఉదయం ఆటలులేవు

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల
స్వాతి ఇంటర్‌నేషనల్
స్వాతి-లక్ష్మి
దర్శకత్వం: కె. యస్. రెడ్డి — నిర్మాత: ఎస్. కె. వి. రెడ్డి
ఉషాఫిల్మ్స్ రిలీజ్

ప్రభాత్ — హైదరాబాద్ — రాజరాజేశ్వరి-వరంగల్
రీగల్ — ఖైరతాబాద్
కల్పన — సికింద్రాబాద్ — అంబే-అమ్మం
ఆదివారంవరకు రోజూ 4 ఆటలు: 11.30, 2.45, 6.15, 9.30

కల్పన
రోజూ ఉదయం 1.30 గంటలకు
పవిత్ర హృదయాలు
ఎన్. టి. రామారావు, గుమ్మడి, జమున, చంద్రకళ

50వ సంయుక్త వారం
అన్నపూర్ణ వారి వెంకట్ పిక్చర్స్
శారద
రోజూ 2.30, 6.00, 9.30 గం.
రహత్-ముషీరాబాద్

17వ సంయుక్త వారం
శ్రీగౌతమ్ పిక్చర్స్
వాడేవడు
సాగర్
విజయలక్ష్మి-అమీర్‌పేట
రోజూ 2.30 6.00, 9.30

చివరిరోజు
విజయవారి
పాతాళభైరవి
దర్శకత్వం కె. వి. రెడ్డి
ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, మాలతి, పద్మనాభం
బాలాజీ-ముషీరాబాద్
చివరి 3 ఆటలు: 2.30, 6.00, 9.30

బంగర్ ప్రొడక్షన్స్
సబక్
ఈస్టమన్ కలర్
శత్రుఘ్న సిన్హా, పూనమ్ ధిల్లాన్, జయశ్రీ టి
లత — స్కైలైన్
ఆశా — ప్లాజా
నేడు 3 ఆటలు
2.30, 6.30, 9.30 గం.

విజయశ్రీ పిక్చర్స్
'గులామ్ బేగం' బాదుషా
ఈస్టమన్ కలర్
నవరంగ్ — మీరా — లిబర్టీ
సుధ — అజంతా
నేడు, 3 ఆటలు
3.30, 6.30, 9.30

3వ వారం
మేలకొల్ పిలింస్ సమర్పించు
"అగ్నిరేఖ"
ఈస్టమన్ కలర్
సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ
నందీప్‌కుమార్, శారద, నిందు, హెలెన్
రాయల్
రోజూ 3 ఆటలు: 3.15 6.30, 9.30

రేపటినుండి
జగత్ — శ్రీశాయ్
సంగీతాబాబు — కోఠి
వింతకథ (A)
(పెద్దలకు మాత్రమే)
అశోక్ — అరు 3 ఆటలు
3.00, 6.15, 9.30

12వ వారం
పసి హృదయాలు
అమర్ — రాజశ్రీ
పంజాగుట్ట — జగన్
రోజూ 3 ఆటలు: 2.00, 6.00, 9.30

నేడే చూడండి
చక్కని పాత్రలో శారద నటించిన
'మనుషులు మారాలి'
శోభన్, శాంతన, శారదా, కృష్ణం
శారదాటాకీస్
సరూర్‌నగర్
2.30, 6.00 9.30

సుధ
రోజూ ఉదయం 11.30 గంటలకు
వాహిని వారి
మల్లీశ్వరి
ఎన్. టి. రామారావు, భానుమతి

6వ సంయుక్త వారం
రోజూ ఆటలు 2.30 6.15 9.30
శ్రీమతి పద్మావతి
మరపురాని మనిషి
బసంత్ — అంజలి
హైదరాబాద్ — సికింద్రాబాద్
ప్రభాత్-అమ్మం — భారత్-కరీంనగర్
కాకతీయ-వరంగల్

8వ సంయుక్త వారం
రోజూ 2.30, 6.15 9.30
రవికళామందిర్
మాయదారి మల్లిగాడు
సుదర్శన్ — ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్
సెలెక్ట్-బోల్గారం
జి. ఆర్. టాకీస్ భాస్కర్ నటరాజ్
హనుమకొండ — నల్గొండ — మహబూబ్‌నగర్
అశోక్-నిజామాబాద్

19వ సంయుక్తవారం!
రోజూ 3 ఆటలు: 2.30, 6.15 9.30
చిత్రకళ్పన వారి
అందాల రాముడు
నూర్ మహల్
(అమీర్‌పేట హైదరాబాద్)

నేడే చూడండి
రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30
అంధ్రపిక్చర్స్ కంబైన్స్
భక్త తుకారాం
నోబుల్-మల్లేపల్లి

నేడు 120వ రోజు
రోజూ 3 ఆటలు: 2.30 6.15 9.30
దేవుడు చేసిన మనుషులు
అప్సర-లాల్‌దర్వాజ
నాగేశ్వర్-కొత్తగూడెం
దిల్‌కుష్ — శాంతి — ఉదయభాస్కర్
రోడన్ — మధిర — భద్రాచలం

మేడిఫన్
నేడు ఉదయం 11.15 గంటలకు
నర్తనశాల
ఎన్. టి. రామారావు, రంగారావు, సావిత్రి
స్త్రీలకు పరమిత ప్రత్యేక సౌకర్యం కలదు
50 పైసలు

13వ సంయుక్తవారం
శ్రీకృష్ణచిత్ర వారి
నిజం చెబితే నమ్మరు
హరబాబ్, దీపక్, విజయశ్రీ
రీగల్-ఖైరతాబాద్
రోజూ: 3.15, 6.15, 9.30 గం.

22వ వారం
ధర్మదేవతం
రోజూ 2.15, 6.30, 9.30
సంగం

రేపటినుండి అజంతాలో
రాజశ్రీవారి **"బాబీ"**
ఈస్టమన్ కలర్
దిల్‌షాద్
11.30, 2.00, 6.15, 9.30
అమీర్‌పేట
దీపక్ — నటరాజ్
రోజూ 3 ఆటలు: 3.00, 6.15, 9.30

బాలాజీ
రోజూ ఉదయం 11.30 గం.
తోటలోపిల్లకోటలోరాణి
శాస్త్రి — కాంతారావు

వేలం ప్రకటన
గుంటూరు జిల్లా వరసరావుపేటలోని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలలో పుష్కలంగా దొరుకు తల్పిన పత్తి విత్తనాలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ రీజనల్ కార్యాలయంలో 10-12-1978 నాడు ఉదయం 11.00 గంటలకు పబ్లిక్‌గా వేలం ద్వారా అమ్మబడును.

వస్తువుల వివరాలు
గుంటూరు జిల్లా, వరసరావుపేటలోని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలలో నిల్వయున్న పత్తి లాట్ నెం. 188 తేదీన వెయిలు 3820 నుండి 3844 వరకు, డిస్కౌంట్‌తో వస్తువు రంగు పికింగ్ మూలా మిక్స్‌డ్, ఎమ్‌సియు-5 అండ్ ఏసి-122 లకు తేదీన 25 బేల్స్

నిబంధనలు
1. 3 కిలోల క్వింటాళ్ళ శ్యాంపిల్ వారం వేలంలో రేటు పేర్కొనవలెను
2. టెండర్ అయిన తర్వాత, సరిగ్గా బేల్స్ డెలివరీ చేయబడును
3. ఎవరి పేరనయితే పాటకొనబడేయదిందో అట్టివారు వుపయోగించడం బేల్స్‌లాట్స్‌లో నచ్చ దరిలో ఒక్కో వేలం అయిన వెంటనే చెల్లించవలెను మిగతా పైకం 3 రోజులలోపుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తంగుటూరు బ్రాంచ్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా 3 రోజులలోపు బేల్స్ తీసుకొని వెళ్ళవలెను
4. వేలం తేదీ నుండి 3 రోజులలోపు బేల్స్ తీసుకొని వెళ్ళనిలో 30 రోజుల వెంట క్యారియింగ్ చార్జీలు 2% చెల్లించవలసి వుంటుంది.
5. ఏ విషయంలోనైన అనుకున్న దరఖాస్తు పక్షంలో వేలం రద్దు చేయుటకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్‌లోని హక్కు కలిగివున్నారు
6. పార్టీలు కాటన్ బేల్స్‌ను వేలం తేదీకి 48 గంటలపూర్వం వరసరావుపేటలోని రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో తనిఖీ చేసుకోవలెను

రీజనల్ మేనేజర్
కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్
29-11-78

టెండర్ నోటీసు
"యథార్థతి పద్మజులపిన" కృష్ణాతీరా కృష్ణా డిస్ట్రిక్టు కాటన్ గోయర్స్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి పామర్రు స్థాపితలో పుష్కలంగా దొరుకుతున్న పలమల కొనుటకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌వారు టెండర్లు కోరుచున్నారు

వివరాలు
1. కాటన్ లింట్ ఎసి-122- క్వాలిటి రెయిన్ డామేజ్ 10-60 క్వింటాళ్ళ మూటలు
2. ఆయిల్ డామేజ్ కాటన్ లింట్ అండ్ లోలర్ కాటన్ మిక్స్‌డ్ 60-65 క్వింటాళ్ళ మూటలు.

అవసరమైన కాటన్ పెట్టెలకు పంపవలెను. అవసరమైనంతవరకు కలరులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కోరాడ్ తి కృష్ణా డిస్ట్రిక్టు కాటన్ గోయర్స్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి పొమ్మరు కృష్ణాతీరాలకు పంపవలెను
మా కాటన్ పెట్టెలర్ శ్రీ పి. ఆదుల బాబుకు ముందుగా తెల్పగలరు. పెట్ పేర్కొన్న వదేశంలో వస్తువుల తనిఖీ తెలుకోవచ్చును

నిబంధనలు
1. టెండరు పరిష్కరించుటకు మా పథాన కార్యాలయం బాంబేనుండి అనుమతి పొందవలసి వున్నందున టెండరు ముగింపు తేదీ నుండి 10 రోజులు గడువు కావలెను.
2. మేము అవసరమైనంతగా పార్టీకి టెలిగ్రామ్‌ద్వారా సమాచారం అందజేయడమైనది సమాచారం అందిన వెంటనే అది పార్టీ పేర్కొన్న పైకమునకు మా పేర పేమెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెంగుటూరు నుండి పైన డిమాండ్ డ్రాఫ్ట్ పొందవలెను
3. డిడి వసీదు పైన డెలివరీ విధి పద్ధతిలో డెలివరీ వదేశంలో మా నిర్ణయాత్మకం వుంటుంది.
4. నిబంధనల ప్రకారం బేల్స్ అందును
5. పైకం చెల్లించిన తేదీనుండి 3 రోజులలోపు స్టోరేజ్ తీసుకొని వెళ్ళవలెను; లేనియెడల 30 రోజుల వెంట 1% అంగీకరించి తీసుకొని వెళ్ళుటకు కార్డు చెల్లించవచ్చును
6. ఏ కారణంచేతనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండరు అంగీకరించుట లేదా నిరాకరించుటకు దగువారిని వారికి హక్కు గలదు.
7. అన్ని వివరాలు దగువ సంతకం చేసిన వారిచే తుదివర్గీయం మరియు తుది నిర్ణయం పైన తెలిపింగ అయివుంటుంది.

అవసరమైనచోటకు ఆ ఇరు తేది 10-12-78

రీజనల్ మేనేజర్
కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
హైదరాబాద్
29-11-78

ప్రభాత్
రోజూ ఉదయం 11.30 గంటలకు
అందరికీ మొనగాడు
కృష్ణ, భారతి, రాజబాబు

ప్రకాశ్
రోజూ ఉదయం 11.30 గంటలకు
పాండురంగ మహాత్యం
డా. యస్. వి. రామారావు, అంజలి, జి. సరోజాదేవి

నీమా ప్రైవేట్ లిమిటెడ్, బరోడా-5

ఆంధ్రప్రదేశ్‌కు రిజిస్ట్రాటరు:-
మెకో-ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్
(పూర్వపు మహమ్మద్ ఇ ఐహాం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్)
5-9-242 అబిడ్స్ రోడ్, హైదరాబాద్

మూడు నెలలు దాటిన పాపలకు అమూల్ నుంచి ఒక ప్రముఖ నూతన ఆహారం
బాలఅమూల్
అధిక ప్రొటీన్ గల తేలికగా జీర్ణమయ్యే ప్రథమ ఘన శిశు ఆహారం

మెదడు మరియు శరీరముల సంపూర్ణమైన పెరుగుదల కోసం

3 నెలల నుంచీ, మీ పాప పాలతోబాటు మన ఆహారాలు గూడా తినుకోరుతూ ఉంటుంది. అన్నము మరియు అరటి పండు వగైరా మామూలు ఆహారాలలో పిండి ఎక్కువగా ఉంటుంది. పాలలో వలె తగినంత ప్రొటీన్ వాటిలో ఉండదు. మొదటి రెండు సంవత్సరాలలో తగినంత ప్రొటీన్ వలన సక్రమమైన మేధస్సు మరియు శరీరపు పెరుగుదల నిశ్చయంగా జరుగుతుంది. బాలఅమూల్ పాలు మరియు వెజిటబుల్ ప్రొటీన్లుగాక విటమిన్లు మరియు ఖనిజములు బాగాగల సంతులిత ఆహారం—మీ పాప మేధస్సు మరియు శరీర సంపూర్ణ పెరుగుదల నిశ్చయంగా కలుగజేయుటకు.

బాలఅమూల్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుంచి నిపుణుల సహాయంతో అమూల్ వారిచే సంవత్సరాల తరబడి పరిశోధన ఫలితంగా ఉత్పత్తి చేయబడింది. బెల్లూరు పట్టణాల ప్రిడియన్ మెడికల్ కాలేజిలో డాక్టర్లచే జరుపబడిన శిశు ఆహార పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను ఇచ్చింది.



బాలఅమూల్
—మేధస్సు మరియు శరీరపు సంపూర్ణ పెరుగుదల కోసం
కెయిరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్.

Printed by K. S. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher: K. K. Nanda gopal L.M.L.C. Editor: Gora Sastry